35.

విషయము నెం. 149

విషయము:- ఉడా - బాలచెరువు హౌసింగు కాలనీ లోని కమ్యూనిటీ హాలుకు పశ్చిమ దిక్కున గల 550 చ.గజముల భూమిని స్కూలు భవనములు కట్టుకొనుటకు గాను షేక్ మెమోరియల్ పబ్లిక్ స్కూలు వారికి లీజు పద్ధతిపై కేటాయింపు చేయుట గూర్చి.

o o o o

బాలచెరువు హౌసింగు కాలనీ నందు గల షేక్ మెమోరియల్ పబ్లిక్ స్కూలు ప్రిన్సిపాలు వారి లేఖ తేదీ.7-2-1992 లో వారు ప్రస్తుతము బాలచెరువు హౌసింగు కాలనీ ఓనర్సు ఎసోసియేషన్ వారు ఇచ్చిన కమ్యూనిటీ హాలులో ఐదవ తరగతి వరకు స్కూలు నడుపుచున్నామని ఆగాక 6 మరియు 7వ తరగతులు మరియు ఆట స్థలము, లైబ్రరీ, మరుగు దొడ్లు మొదలగునవి 1992-93 సంవత్సరములో కట్టుటకు గాను కమ్యూనిటీ హాలుకు వెనుక గల స్థలమును కేటాయించ వలసినదిగా కోరడమైనది.

ప్రిన్సిపాలు, షేక్ మెమోరియల్ పబ్లిక్ స్కూలు వారి యొక్క అభ్యర్థనను పరిశీలించి బాలచెరువు హౌసింగు కాలనీలో నున్న కమ్యూనిటీ హాలునకు పశ్చిమ దిక్కున గల 550 చ.గజముల స్థలమును ప్రిన్సిపాలు, షేక్ మెమోరియల్ పబ్లిక్ స్కూలు వారికి ఈ క్రింది షరతులపై లీజు పద్ధతిపై కేటాయించుటకు ప్రతిపాదించబడినది.

1. లీజు వ్యవధి. - 20 సంవత్సరములు.

2. ఎలాట్‌మెంట్ ఆర్డరు అందిన 30 రోజులలోగా చ.గజమునకు రూ.100/- చొప్పున ప్రీమియము చెల్లించవలయును.

3. సంవత్సరమునకు చ.గజము ఒక్కొంటికి 5 రూపాయలు చొప్పున లీజు రెంట్ చెల్లించవలయును.

4. అన్ని తరగతుల ప్రజలకు ఈ స్కూలు నందు ప్రవేశము కల్పించవలయును. బాలచెరువు కోలనీ నివాసులకు ప్రాధాన్యత ఇవ్వవలయును.

5. కేటాయించిన స్థలములో 1992-93 సంవత్సరములో స్కూలును నడుపగలమని మరియు ఒక సంవత్సర కాలములో స్కూలు భవనముల నిర్మాణము చేపట్టి 2 సంవత్సరములలోగా నిర్మాణము పూర్తి చేయగలమని ఉడా వారికి లిఖిత పూర్వకముగా అండర్ టేకింగు ఇవ్వవలయును.

పై ప్రతిపాదనను ఉడా బోర్డు ఆమోదించవలసినదిగా కోరడమైనది.

149. ఆమోదించడమైనది.